# GLOBAL TELUGU CHRISTIAN MINISTRIES

Founder & President



Apo. Rev. Dr. Livingston Gadde

# NEWS LETTER

Co - Founders



Dr. David Chigurupati



Rev. Dr. Joseph Paturi
Vice - President

For Private Circulation only — August - September 2021



రెవ. ప్రియనాథ్ రూఫస్
ఎక్సెక్యుటివ్ డిరెక్టర్, జీటీసీయెం




## సంపాదకీయం

డియర్ జీటీసీయెమ్మర్స్,

మన ప్రభువైన యేసుక్రీస్తు ప్రశస్త నామంలో మీకు నా శుభాలు. 'వర్ల్డ్ తెలుగు క్రిస్టియన్ యూత్ & ఎమర్జింగ్ లీడర్స్ కాంగ్రెస్ 2021' ఫలభరితంగా ఆగస్ట్ 26–28 తేదీల్లో 'జూం'లో జరిగింది. ప్రపంచ వ్యాప్త తెలుగు క్రైస్తవ యువకుల టేలెంట్ బయటపడింది. అనేకులు ప్రోత్సహించబడ్డారు. దీని కొరకు రెవ. డా. జోసఫ్ పాతూరి గారు విశేషమైన కృషి చేయాల్సివచ్చింది. నా సిక్నెస్ వలన పనిభారమంతా సింగిల్ హేండెడ్ గా ఆయన మీద పడింది. కృషికి తగిన ఫలితం లభించినందుకు సంతోషంతో దేవుని స్తుతిస్తున్నా. రిపోర్ట్ మరో పేజీలో చూడగలరు.

"నా పేరు పెట్టబడిన నా జనులు తమ్మునుతాము తగ్గించుకొని ప్రార్థన చేసి నన్ను వెదకి తమ చెడు మార్గములను విడిచినయెడల, అకాశమునుండి నేను వారి ప్రార్థనను విని, వారి పాపమును క్షమించి, వారి దేశమును స్వస్థపరచుదును." – 2 దినవృత్తాంతములు 7:14.

ప్రస్తుత పరిస్థితుల్లో భారత క్రైస్తవ సంఘం రోదించి ప్రార్థించాల్సిన ఆవశ్యకత చాలా వుంది. 1. దేనికొరకు రోదించాలి? 2. ఎలా రోదించాలి? -- జవాబు 1. తాను చేసిన తీవ్రమైన తప్పిదానికి, ఇంకా అర్థమయేలా చెప్పాలంటే తాను చేసిన ఘోర నేరం నిమిత్తం రోదించాలి. 2. ఎజ్రా, నెహేమ్యాలు దేవుని క్షమాపణ కోరి రోదించినట్టుగా రోదించాలి. ఇంతకూ భారత క్రైస్తవ సంఘం చేసిన నేరమేమిటి?

కథ మొదలుకు వద్దాం: "యేసు క్రీస్తు జననవిధ మెట్లనగా" (మత్తయి 1:18) అని ప్రారంభమైన వృత్తాంతంలో–మరియ పాతివ్రత్యాన్ని శంకించిన యోసేపు ఆమెను రహస్యంగా విడనాడ నుద్దేశించినపుడు ప్రభువు దూత స్వప్న మందు ప్రత్యక్షమై వాస్తవాన్ని యోసేపుకు తెలియజేసిన సందర్భంలో, "ఆమె యొక కుమారుని కనును; తన ప్రజలను వారి పాపముల నుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను." (మత్తయి 1:21). దూత తెలియజేసిన యీ సందర్భంలో "తన ప్రజలను" అనే మాట అతి ప్రాముఖ్యమైనది. యోసేపు కోణంలోంచి చూస్తే 'తన ప్రజలు అంటే కేవలము ఇశ్రాయేలీయులు మాత్రమే. పరలోకపు కోణంలోంచి అర్థం చేసుకొంటే యావత్ ప్రపంచంలో "తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచినవారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను" (యోహాను 1:12) అని అర్థమౌతుంది. దీనికి రుజువు నీవు, నేను.

అంటే మనం "తన ప్రజలు" అనే కోవలోనికి చేరిపోయాం. ఇప్పుడు తన ప్రజలు ఎవరంటే– 'సంఘము' అనే విషయం అర్థమైపోతుంది. సంఘ మంటే యోహాను 3:16 అని కూడా అర్థం కావాలి. "తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును" అనే దూత సందేశానికి 'యావత్ ప్రపంచంలో ఆయన చిత్తంలోనున్న ప్రజలు' అని కూడా అర్థం కావాలి.

ఇప్పుడు భారత క్రైస్తవ సంఘం చేసిన నేరమేమిటో గ్రహించడానికి ప్రయత్నిస్తే "తన ప్రజలు" అంటే ఇశ్రాయేలీయులు మాత్రమేనని యోసేపు ఎలా పొరబడ్డాడో అలానే భారత క్రైస్తవ సంఘం "తన ప్రజలు" అంటే మన సంఘాల్లో నున్న వారు మాత్రమేననే తప్పుడు భావంతో, అదో రకమైన ఆత్మీయ గ్రుడ్డితనంలో మ్రగ్గిపోతుంది. ఈ తప్పుడు అవగాహన ప్రభావం వల్లనే నేడు ఈ దేశంలో సుమారు 95 శాతం నరకాగ్నికి ఆహుతైపోయే దుర్గతి దాపురించింది. యోసేపులాగా ఇశ్రాయేలీయులు సర్వ సృష్టికర్తయైన దేవుణ్ణి తమకు మాత్రమే పరిమితం చేసుకున్నట్టుగా భారత క్రైస్తవ సంఘం 3 నుండి 5 శాతం తనలో వున్న క్రైస్తవులు మాత్రమే "తన ప్రజలు" అనే భావాన్ని పరిమితం చేసుకుని 95 శాతం పొరుగువారిని నరక పాత్రులను చేసిన పాపం కట్టుకుంది. "నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు" అనే ఆజ్ఞను విస్మరించింది. యూదులు తమ పొరుగువారంటే తమ తోడి యూదులు మాత్రమేనని ఎలా భావించారో అదే పొరపాటు భారత క్రైస్తవ సంఘం చేసింది.

అందుకే భారత క్రైస్తవ సంఘం ఎజ్రాలాగ, నెహేమ్యాలాగ తన పితరుల పాపాన్నీ, తన తండ్రి యింటివారి పాపాన్ని, తన పాపాన్నీ క్షమించమని ప్రభువు పాదాల వద్ద రోదించాలి.

ప్రస్తుత పరిస్థితుల్లో రాకడ సమీపంలోనే వుందనే విషయం అర్థమౌతోంది. అంటే భారత క్రైస్తవ సంఘం తన నిద్ర మత్తును వీడకుంటే 95% ప్రజలను నరక పాత్రులను చేసిన నేరంతో దేవుని ముందు దోషిగా నిలవబడక తప్పదు. మత్తయి 16:19 "పరలోకరాజ్యముయొక్క తాళపు చెవులు నీకిచ్చెదను, నీవు భూలోకమందు దేని బంధించుదువో అది పరలోకమందును బంధింపబడును, భూలోకమందు దేని విప్పుదువో అది పరలోకమందును విప్పబడునని అతనితో చెప్పెను. "మరేం చేయాలి? 'తన తప్పిదం క్షమించి, ఈ దేశ పరిస్థితులను సువార్తకనుకూలింపచేసి పొరుగు వారికి సువార్తనందించే పనికి పూనుకొనునట్లు ప్రోత్సహించమని' ప్రభువును వేడుకోవాలి. సంఘాల్లో వస్తున్న విస్తృతమైన రాబడిని రాళ్ళమీద కాక, ఆత్మల మీద వెచ్చించాలనే వాస్తవాన్ని అర్థం చేసుకోవాలి. కార్యక్రమాలు తమ కొరకు తగ్గించి "నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు వచ్చెను" (లూకా 19:10) అనే బాధ్యత యుద్ధప్రాతిపదికన చేపట్టాలి. ఇది అర్జంట్‌గా చేయవలసిన పని. ఈలాంటి ప్రార్థన హృదయపూర్వకంగా చేస్తే మన దేశంలో రాజకీయ పరిస్థితులు మారుతాయి; సాంఘిక పరిస్థితులు మారుతాయి; నాలుగ్గోడల మధ్య జరుగుతున్న ప్రసంగాలు సువార్త దివిటీల్లా మారిపోవాలి. ఈ దివిటీలు 1. పొరుగువారిని చేరుకోవాలి; 2. సువార్త అందని ప్రదేశాల నెంచుకొని (ఎంతమంది రక్షణ పొందారు అనే అంచనా నీది కాదు) ఆ బీడు భూముల్ని వెలిగించాలి. సువార్త వర్షం చిమ్మ చీకటి రాత్రిలో మంచు కురిసినట్టు కురవాలి. ప్రసంగాల మత్తు వదలి సువార్త వెలుగును వెదజల్లే నూతన మనస్తత్వాన్ని సంతరించుకోవాలి. ఇలా చేస్తే యోహాను 3:16 మీద మనం చేసిన ప్రసంగాలు కొంతవరకైనా అర్థవంతమౌతాయి. సంఘం కొంతవరకన్నా క్షమించబడుతుంది. దేవుని ఉద్దేశం కొంతవరకన్నా నెరవేరుతుంది. తథాస్తు!

– ప్రియనాథ్ రూఫస్

## GLOBAL TELUGU CHRISTIAN MINISTRIES

## World Telugu Christian Youth & Emerging Leaders Congress 2021

**Theme: Take Heed**

**August 26 - 28, 2021**

Dearly beloved GTCM Family

ByGod's grace, a 3-day World Telugu Christian Youth and Emerging Leaders Congress (WTCY-EL - 2021 was conducted successfully for the first time from August 26-28, 2021 virtually via zoom. It was a historic and blessed program to all the Telugu Christian Youth and Emerging Leaders around the world. Several delegates including their families, friends and church communities watched and witnessed this conference through Zoom and different channels (via YouTube and Facebook). Our hearts are full of gratitude and thanksgiving for His hand of blessing on the conference.

**Conference Theme:**

God gave us a special theme for WTCY-EL 2021: "**Take Heed**"basedon1 Timothy 4:12: "Let no one despise your youth, but **be an example to the believers in word, in conduct, in love, in spirit, in faith, in purity**."

**Program Overview:**

Apostle Rev. Dr. Livingston Gadde, Founder-President, GTCM, Kuwait inaugurated, Dr. David Chugurupati, Co-Founder & Patron, GTCM welcomed the gathering and opened the congress in prayer, and Dr. Joseph Paturi, Co-Founder, Vice President, GTCM provided coordination and oversight for all the sessions.

The theme was addressed eloquently and elaborately in 4 sessions by 8 anointed young and emerging leaders from around the globe. As it had always been with the GTCM conferences, the sermons were Biblically based, contextually connected, and youth related addresses on variety of topics as listed below.



BRO. JOEL ABRAHAM
DUBAI, UAE



BRO. KRUPA STEPHEN
GADDE NC, USA



MS. JOY RAVELA
MELBOURNE, AUSTRALIA



DR. KRISH DHANAM
TX, USA



BRO. JONATHAN
MERIGALA DE, USA



BRO. JASON NAIDOO
JOHANNESBURGH, SA



DR. NIRANJAN KUMAR
PA, USA



BRO. PAUL DANIEL
CARDIFF, UK

All the 4 Sessions were presided over in God honouring way. The MCs did an excellent job moderating the sessions so smoothly and seamlessly. Further, before end of each session Dr. Joseph Paturi Co-Founder & Vice President, GTCM appraised the main matters and highlighted the next session's program.

In the final session Rev. Sudhakar Mondithoka officiated the feedback section as participants brought their reflections and impressions of the program. In addition, during the final session Rev.Priyanath Rufus, Executive Director, GTCM, officiated the Conference Declaration to all the participants from around the globe.

GTCM specially appreciates and acclaims the professional expertise and selfless service of the Tech Team consisting of Bro, Sam Kudumala& Bro. Victor Raj of TCFNJ and Bro. Sunil Mogadati of TCFCO, USA.

## Session 1

MC: Bro. Hemanth Chellam, USA, CA,
Welcome & Opening Prayer: Dr. David Chigurupati, USA
Inauguration & Dedication: Rev. Dr. Livingston Gadde, Kuwait
Praise & Worship: Albany Prayer Group, NY, USA
Message: Bro. Krupa Stephen Gadde, NC, USA
Topic: Be Exemplary In Your Speech
Testimony: Bro. Subhakar K, Kuwait
Special Song: TCC Youth, Kuwait
Message: Dr.KrishDhanam, TX, USA
Topic: Be Exemplary In Your Lifestyle

Announcements: Dr. Joseph Paturi, USA
Closing Prayer: Rev. Priyanath Rufus, India

## Session 2

MC:.Dr. Joseph Paturi, USA (As replacement for Dr. D. John Methuselah, India)
Greetings & Opening Prayer: Bro. Kishore P & Bro. Ranjit G, South Africa
Praise & Worship: Bro. Josh Elliot, India
Message: Bro. Jayson Naidoo, Johannesburg, South Africa
Topic: Be Exemplary In Your Relationships
Testimony & Special Song: Bro. Thysen Naidoo, South Africa
Special Song: Bro. Murali Bolloju, Albany, NY
Message: Bro. Joel Abraham, Dubai, UAE
Topic: Be Exemplary In Your Attitude
Announcements: Dr. Joseph Paturi, USA
Closing Prayer: Bro. Joseph Makam, Sweden

## Session 3

MC: Ms. NavyaPadmarao Manne, Sydney, Australia
Greetings & Opening Prayer: Bro. Solomon K. & Bro. Paul Pidakala, NZ
Praise & Worship: Mr. & Mrs. Rushil& Esther Kanthi, Auckland, NZ
Message: Ms. Joy Ravela, Melbourne, Australia
Topic: Be Exemplary In Your Belief
Testimony: Bro. Sam Rodrigues Kasimalla, Brisbane, Australia
Testimony: Ms. Esther Kusuma, Auckland, NZ
Message: Bro. Jonathan Merigala, DE, USA
Topic: Be Exemplary In Your Purity
Announcements: Dr. Joseph Paturi, USA
Closing Prayer: Rev. Dr. Ravi Musuku, Auckland, NZ

## Session 4

MC: Bro. Joshua Pande, London, UK
Greetings & Opening Prayer: Rev. Salome S & Sis. Mary Prabhakar J, UK
Praise & Worship: UK Praise & Worship Team
Testimony: Mrs. Uma Moorthy, CA, USA
Message: Bro. Paul Daniel, South Wales, UK
Topic: Be Exemplary In Your Witness
Special Song: Carol & Justin Dara, London, UK
Message: Dr. Niranjan Kumar, PA, USA
Topic: Be Exemplary In Your Deeds - Special Focus on COVID & Christian Response
Q & A Dr. Niranjan Kumar, PA, USA
Delegate Reflections: Rev. Sudhakar Mondithoka
Conference Declaration: Rev. Priyanath Rufus, India
Vote of Thanks: Dr. David Chigurupati, USA
Conclusion: Dr. Joseph Paturi, USA
Closing Prayer & Benediction: Rev. Dr. Livingston Gadde, Kuwait

## Vote of Thanks:

Dr. David Chigurupati, USA proposed Vote of Thanks to all the Speakers, MCs, Greetings Proposers, Worship Teams, Special Song presenters, Tech Team, and all those who prayed and served in different capacities. We appreciate all the participants for their enthusiasm and commitment for the Lord's work.

## Conclusion:

Rev. Dr. Joseph Paturi, Co-Founder & Vice President – GTCM concluded the conference, praising our Lord Almighty God for empowering the Global Telugu Christian Community for effectively organizing WTCY-EL Congress 2021 via Zoom. He thanked the emerging leaders from USA who brought greetings in various sessions: Rev. Ravi Bhaskar, NJ, Bro. Jacob Vinay Konakondla, MA, Bro. Sunny Meagher, CA, and Bro. Sunil Vuppula, NY. He lauded the technical expertise and efficient professional services provided by our committed Tech Team. He thanked the Lord for the beautiful team spirit of unity and harmony of our GTCM Board, Continental Council and National Council leaders from around the world and the Head Office staff in India.

One of our Continental Council Leaders Bro. Charles Nallimelli from Gold Coast, Australia introduced a Bible Quiz on App and sponsored gifts to the top two winners. The winners were announced by him, and they were – Miss Shaily Eunice from Rajahmundry, India, and Ms Esther Kusuma from Auckland, New Zealand.

We also thank the Lord for the faithful prayer warriors from around the globe who prayed fervently for months for a fruitful conference. We truly believe there is nothing we can't achieve, as long as we discern God's will, follow His directions, and work together as a team.

## Closing Prayer & Benediction:

As the program came to a close people bowed their heads down in solemn adoration to God for the mighty things He did through and for World Telugu Christian Community. The Conference was concluded with the Prayer and Benediction by Apostle Rev. Dr. Livingston Gadde, Founder- President, GTCM, Kuwait. As grand finale a video song on "Stand in the Gap" was presented.

Last but not least, if we failed to mention the name of anyone, please pardon us. God has a record of your sacrificial service and He will bless you abundantly!

**NOTE: Videos of all the 4 Sessions are available on GTCM-App, TCF-NJ YouTube, TCF-CO YouTube, Facebook and GTCM YouTube and Facebook.**

ప్రస్తుతం ఈ ఆపరేషన్ బెనెవొలెన్స్ – కోవిడ్ 19 కార్యక్రమానికి సహకరించిన అపో. డా. లివింగ్‌స్టన్ గద్దె, కువైట్, డా. డేవిడ్ చిగురుపాటి, యు.ఎస్.ఏ., రెవ. డా. జోసఫ్ పాతూరి, యు.ఎస్.ఏ., డా. పాతూరి జాన్ పాల్, లండన్, రెవ. సలోమి సుకేష్, లండన్, సౌత్ ఆఫ్రికా తెలుగు క్రిస్టియన్ ఫెలోషిప్, డా. శరత్ బాబు, ఇండియా, డా. నిరంజన్ కుమార్, యు.ఎస్.ఏ., శ్రీమతి గ్లోరి ఎడ్వర్డ్ ఆలూరి, ఆస్ట్రేలియా, మిస్ షైలీ యూనిస్, రాజమండ్రి మరియు బ్రదర్ వినయ్ పెయ్యల, ఆస్ట్రేలియా వారికి జీటీసీయెం ప్రత్యేక వందనాలు తెలియజేసుకొంటుంది. ఈ కార్యక్రమాన్ని అనేకులు ప్రోత్సహించాలని కోరుకొంటుంది.

**GTCM APP**

డియర్ జీటీసీయెమ్మర్స్,

GTCM App Play Store GET IT ON Google Play

App Store's Download on the App Store లో

అందుబాటులో ఉంది. డౌన్లోడ్ చేసుకోగలరు.

**గమనిక :**

శ్రీ రాజశేఖర్ అద్దంకి జీటీసీయెం పరిచర్యలో లేని కారణంచేత ఉత్తర ప్రత్యుత్తరాలు ఎక్సేక్యుటివ్ డిరెక్టర్ గారితోనూ, డిరెక్టర్ ఆపరేషన్స్ గారితోను చేయవలసిందిగా కోరబడుచున్నారు.

# ఆపరేషన్ బెనెవొలెన్స్ - కోవిడ్ 19

## కోనసీమ ఫొటోస్






## అడ్డతీగల ఫొటోస్






## నల్లపాడు ఫొటోస్






## గురజాల ఫొటోస్







## చిత్తూరు ఫొటోస్






## విజయవాడ ఫొటోస్









## రూరల్ పాస్టర్స్ & లీడర్స్ ట్రైనింగ్ ప్రోగ్రాం

### నల్లపాడు సెంటర్





### G.R.P.F. REPORT TO GTCM

G.T.C.M. వ్యవస్థాపకులు అపో॥డా॥ లివింగ్‌స్టన్ గద్దె గార్కి మరియు డా॥ పాతూరి జోసఫ్ గార్కి మరియు డా॥ చిగురుపాటి డేవిడ్ గార్కి మరియు యాజమాన్యంనకు

గుంటూరు రూరల్ పాస్టర్స్ ఫెలోషిప్ అంకిరెడ్డిపాలెం, గుంటూరు-5. ఫౌండర్ రెవ॥ జేసుదాస్ గారునైన నేను హృదయ పూర్వక వందనములు. మీరు మా యందు ప్రేమ కలిగి, బైబిల్ క్లాసులు నిర్వహించడం కారణంగా మా రూరల్ పాస్టర్స్ ఎన్నో వినూత్న విషయాలు తెలుసుకొనుచున్నారు. సంఘాలలో ఉన్న విశ్వాసులకు మెరుగైన విషయములను మర్మయుక్తమైన బోధలను అందించడానికి ఈ బైబిల్ క్లాసులు చాలా సహాయకరంగా ఉంటున్నాను. (27-8-2021) అంతే కాకుండా (ఈసారి) నిత్యవసరసరుకులు, మాస్కులు కూడా బైబిల్ క్లాస్‌లకు హాజరయిన వారికి అందించారు. అందును బట్టి మీకు మా యొక్క GRPF తరుపున హృదయ పూర్వకముగా వందనములు చెల్లిస్తున్నాం. క్లాస్‌లు అందించబడడానికి కృషి చేయుచున్న బ్రదర్ M. బెంజమిన్ గార్కి కూడా వందనములు. అనుదిన ప్రార్థనలో జి.టి.సి.ఎం. గూర్చి జ్ఞాపకం చేసుకుంటున్నాం

ఇట్లు
**రెవ.కె. జేసుదాస్**
G.R.P.F. Founder,
Ankireddy Palem

# గురజాల సెంటర్







**"GTCM వారి ద్వారా జరుగుతున్న బైబిల్ స్టడీ క్లాస్‌ల గురించి -**
**- మా విద్యార్థులు తెలిపిన అభిప్రాయములు"**

- GTCM వారి వలన గ్రామీణ ప్రాంతాలలో సువార్త పరిచర్యకు కావలసిన వాక్యపు లోతులు మా విద్యార్థులకు అవగాహన కలుగుచున్నది. GTCM వారి వలన మాకు ఇచ్చే సర్టిఫికేట్ దేవుని దయగా విద్యార్థులు భావిస్తున్నారు. GTCM సార్‌ల యొక్క ప్రయాస వృధాకాదు.
- మా ఫ్యాకల్టీ రెవ. డానియేల్ బాబు గారు బోధించిన లేఖనశాస్త్రం (Bibliology), దేవశాస్త్రం (Theology), క్రీస్తుశ్రాస్తం (Christology). ఇంతవరకు రెవ. డానియేల్ బాబు గారు విపులంగా భోదించారు.
- దేవుని గురించి ఇంకా ఎక్కువ తెలుసుకుంటానికి GTCM మాకు మంచి అవకాశాన్ని కల్పించారు. విద్యార్థులు దేవునిలో బలంగా వాడబడటానికి మీ కోచింగ్ సహకరించినందుకు దేవునికి మా కృతజ్ఞతలు తెలుపుతున్నాము.
- గ్లోబల్ తెలుగు క్రిస్టియన్ మినిస్ట్రీస్ వారి ద్వారా ఏర్పాటు చేసిన బైబిల్ స్టడీ క్లాసెస్ (A.P) సువార్త ప్రకటించుటలో, గ్రామాలలో, పట్టణాలలో, నాయకులుగా ఏర్పాటు చేసుకొనుటకు మంచి అవకాశము కల్పించింది.
- సువార్త ప్రకటించాలని ఆశవున్నప్పటికీ సరైన శిక్షణ లేనందున ఈ క్లాసులు ద్వారా చాలా సహయం మేము పొందుతున్నాము. లేఖనాలలోని మర్మాలను పరిపూర్ణంగా తెలిసుకొనుటకు అవకాశం కలిగించిన దేవునికి వందనాలు చెల్లిస్తున్నాము.
- సృష్టి, సృష్టికర్త గురించి ఎన్నో తెలియని అంశాలను ఈ క్లాసుల ద్వారా అనేకులకు ప్రకటించటానికి సంఘ విద్యార్థులకు చాలా ఉపయోగపడుతున్నాయి.
- అన్యులకు, విశ్వాసులకు మధ్య వున్న తేడా గురించి వివరించడానికి-ఈ క్లాసులు వలన విద్యార్థులు బలపడుతున్నారు.
- ఎవరికి ఏదైనా చెప్పాలంటే ముందు నేర్చుకోవాలి. ఈ క్లాసులు ద్వారాగా దేవుని గుణ లక్షణాలు ధర్మశాస్త్రం గురించి క్రొత్త విషయాలు నేర్చుకుంటున్నాము. ఈ క్లాస్‌లు వింటూ వుండటం వలన సువార్త పనిలో బలపడుతున్నాము.

Pastor **JALDI RAJA RAO**
House of Prayer Church
Gurazala - 522415, Guntur Dist.

# అడ్డతీగల సెంటర్







తూర్పుగోదావరి జిల్లా, రంపచోడవరం డివిజన్ అడ్డతీగల గిరిజన ప్రాంతంలో సేవ చేస్తున్నాము. మా ప్రాంతంలో అనేక మంది బైబిల్ ట్రైనింగ్స్ లేకుండానే సేవ చేస్తున్నాము. అయితే జి.టి.సి.యం. మమ్ములను ప్రేమించి, మమ్ములను ఎంతో ప్రోత్సాహిస్తూ రూరల్ పాస్టర్స్ & లీడర్స్ ట్రైనింగ్ ప్రోగ్రాము ఏర్పాటు చేసి ఈ ప్రోగ్రామ్‌లో మాకు ఎంతో మంచి ట్రైనింగ్ ఇచ్చి వాక్యంలో తర్ఫీదు పొందుకోవడానికి ఇప్పటి వరకు నాలుగు తరగతుల ద్వారా లేఖన శాస్త్రము, దేవ శాస్త్రము, క్రీస్తు శాస్త్రము మరియు పరిశుద్ధాత్మ శాస్త్రము నేర్చుకోవడం జరిగింది. వాక్యం నేర్చుకోవడం ద్వారా మా సంఘాల్లో ఈ ట్రైనింగ్ సేవకు ఎంతో ఉపయోగకరం గాను ప్రోత్సాహకరంగాను వుందని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము. గత సంవత్సరం లాగానే జి.టి.సి.యం. ఆపరేషన్ బెనెవోలెన్స్- కోవిడ్ 19 ద్వారా కోవిడ్ రిలీఫ్ కిట్స్‌ను అందజేయడం 20 రోజులకు సరిపడ కిరాణా సరుకులు అందజేయడాన్ని జి.టి.సి.యం. అంతర్జాతీయ మరియు జాతీయ నాయకులగు, ఫౌండర్ & ప్రెసిడెంట్ రెవ. డా॥ లివింగ్‌స్టన్ గద్దె గారికి, కో-ఫౌండర్ డా॥ డేవిడ్ చిగురుపాటి గారికి, కో-ఫౌండర్ & వైస్ ప్రెసిడెంట్ రెవ॥ డా॥ జోసఫ్ పాతూరి గారికి, ఎక్సేక్యుటివ్ డైరెక్టర్ రెవ॥ ప్రియనాథ్ రూఫస్ గారికి మరియు బ్రదర్ బెంజమిన్ గారికి మరియు సిబ్బంది అందరికి మా నిండు వందనాలు తెలియజేస్కు కుంటుంన్నాము.

ఇట్లు
వందనములతో,
**పాస్టర్ ఆరోగ్యరాజు, రూరల్ పాస్టర్స్ & లీడర్స్ ట్రైనింగ్ స్టూడెంట్స్**, అడ్డతీగల

# సాలూరు సెంటర్







To,
The Executive Director,
GTCM.

ప్రభువైన యేసుక్రీస్తు నామములో మీకు శుభములు.

మత్తయి 9:37. "కోత విస్తారముగా వున్నది గాని పనివారు కొద్దిమందియే కాబట్టి కోత యజమానులు తన కోతకు పని వారిని పంప వేడుకొనుడి".

కోత విస్తారంగా వుంది కానీ పనివారు తక్కువగా వున్నారు అని యేసుక్రీస్తు ప్రభువు తెలియజేస్తూ వున్నాడు. నీతి విలువలను మానవ సమాజంలో పెంపొందింప చేయగలిగిన, అంకిత భావం కలిగి, ధ్యాఘధనులైన, క్రీస్తు సువార్త బోధకులు ప్రపంచానికి కావాలి కానీ, ఏవిధమైన వేదాంత విద్యను కొంతమంది సేవకులు పొందక పోయిన, దేవునిపై ఆధారపడి పరిశుద్ధాత్మ ఆలోచనల చొప్పున సేవచేసి, చేస్తూన్నా యోగ్యులైన దైవ సేవకులు వున్నారు. వారు దేవుడిచ్చిన స్వీయ జ్ఞానంతో గొప్ప సేవ చేస్తున్నారు, వీరు దేవుని పిలుపుతో సేవకు వచ్చి వేదంత విద్య చదివే వెసులుబాటు లేనందున విద్యలేని పామరుల్లాగా సేవలో వున్నారు.

ఇలాంటి వారికి జి.టి.సి.యమ్ వారు అపూర్వ కానుక ఉచితంగా సేవ చేస్తూనే చదువుకొనే అవకాశం కలిగించారు. ఆర్.పి.ఎల్.టి.పి. అనే ప్రోగ్రామ్ ద్వారా వేదంత విద్యను అందివ్వడం హర్షనీయం.

దీని ద్వారా బైబిల్ విషయంలో నిరక్ష్యరాస్యులు, అక్ష్యరాస్యులుగా మారి లేఖనాలను సరియైన, ఖచ్చితత్వంలో ప్రభోదించ గలిగే అద్భుత అవకాశం, ఒక సర్టిఫికేట్ ద్వారా అర్హత కలిగిన సేవకులుగా గుర్తించబడుదురు, దానితో పాటు సంఘాలను నడిపించు కొనేందుకు గొప్ప అవకాశం. ఈ ప్రొగ్రాంను చక్కగా డిజైన్ చేసిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్‌కు నా అభినందనలు.

Thank you.

In His Mission,
Rev. Vijay Vardhi

# కోనసీమ సెంటర్





ప్రభువు నందు ప్రియమైన GTCM వారికి కోనసీమ బ్రాంచ్ పొన్నమండ నుండి మా హృదయ పూర్వకంగా వందనాలు తెలియచేస్తున్నాము. ఈ యొక్క రూరల్ పాస్టర్స్ & ట్రైనింగ్ ప్రోగ్రాం మా పరిసర ప్రాంతాలలో ఈ యొక్క మంచి, ఉచితమైన బైబిల్ కోర్సు (తర్ఫీదు)ను అందిస్తున్న GTCM వారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఇటువంటి బైబిల్ కోర్సు చేయాలి అని అంటే ఇక్కడ గ్రామాలలో, పల్లెటూరుల్లో ఉన్న పరిస్థితులను బట్టి సాధ్యం గాని పని. ఈ యొక్క గొప్ప అవకాశాన్ని రెవ. రూఫస్ గారి ద్వారా GTCM తరుపున మాకు అందించినందుకు ఇక్కడ రూరల్ పాస్టర్స్ చాలా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ ట్రైనింగ్ ద్వారా నేర్చుకున్న అంశాలు.

- ★ మాకు ఈ ట్రైనింగ్ ద్వారా తెలియని అనేక విషయాలు నేర్చుకుంటున్నాము.
- ★ ఈ ట్రైనింగ్ ద్వారా సేవకులుగా మేము బలపడటమే కాకుండా మా సంఘాలను బలపరుచుటకు ఎంతగానో ఉపయోగపడుతుంది.
- ★ బైబిల్ గూర్చిన చరిత్రను విపులంగా తెలుసుకొనే అవకాశం కలిగినది.
- ★ ఈ ట్రైనింగ్‌కి మీరు అందిస్తున్న పుస్తకాలు మాకు మా పరిచర్యలో ఉపయోగకరంగా, అర్థం అయ్యే రీతిలో ఉన్నాయి.
- ★ మా సంఘాలలో వ్యక్తమవుతున్న సందేహాలను ఈ ట్రైనింగ్ ద్వారా మేము ఎంతగానో బలపడుతుండటమే కాకుండా, మాకు సరైన సమాధానాలు మా ట్రైనర్ అందిస్తున్నారు.

పాస్టర్ Y. ప్రసన్న కుమార్
మెరకపాలెం

## చిత్తూరు సెంటర్







గ్లోబల్ తెలుగు క్రిస్టియన్ మినిస్ట్రీస్ వారి ద్వారా చిత్తూరులో రూరల్ పాస్టర్స్ & లీడర్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ప్రారంభించటం దేవుడు తెరిచిన మార్గము కొరకు దేవునికి స్తోత్రాలు, సంఘాల్లో సెకండ్‌లైన్ లీడర్‌షిప్‌లో ఉన్న వారికి, సువార్తికులకు ఈ కోర్సు ఎంతో ఉపయుక్త కరంగా ఉంది. కోవిడ్ కారణంగా మధ్యలో ఆపినప్పటికీ తిరిగి ప్రారంభించాం. ఎంతో ఆసక్తిగా స్టూడెంట్స్ ఎన్నో విషయాలు నేర్చుకుంటున్నారు. ఎగ్జామ్ నిర్వహించడం జరుగుతుంది. ఈ మాసంలో మాస్కులు, కిరాణా సరుకులు జీటీసీయెం ద్వారా అందించడం జరిగింది. జీటీసీయెం నాయక బృందమంతటికి వందనాలు.

Pastor **THEO STEPHEANS**

Center In charge - Chittoor

## మణుగూరు & అశ్వాపురం సెంటర్స్, తెలంగాణ











ప్రభువు నందు ప్రియులైనటువంటి జి.టి.సి.ఎం. దైవ జనులకు నా హృదయపూర్వక వందనాలు నాపేరు పగిడిపల్లి జేమ్స్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు ప్రాంత వాస్తవ్యుడను. నేను మణుగూరు మండలం, అశ్వాపురం మండలాల నుండి కొంతమంది దేవుని సేవకులు మరియు సువార్తికులను ఏర్పాటు చేసి వారికి మన గ్లోబల్ తెలుగు క్రిస్టియన్ మినిస్ట్రీస్ ద్వారా బైబిల్ శిక్షణ కార్యక్రమమును ప్రారంభించి ఉన్నాను. మొట్టమొదటిగా లేఖన శాస్త్రం అనే సబ్జెక్టు విద్యార్థులకు బోధించడం జరిగింది. దీనిలోని అనేకమైనటువంటి ఆత్మీయ విషయాలు మరియు దేవుని ప్రత్యక్షత లేఖనాలకు సంబంధించిన అనేక విషయాలు నేర్చుకోవడం జరిగింది. అంతేకాదు విద్యార్థులు ఇంతకుముందు కొంత శిక్షణ పొందినప్పటికీ ఇటువంటి సబ్జెక్టు మేము మొట్టమొదటిసారిగా నేర్చుకుంటున్నాము అని ఎంతగానో సంతోషపడ్డారు అలాగే దూర ప్రాంతాలకు వెళ్ళి విలువైన బైబిల్ శిక్షణ పొందలేని సువార్తికులు, సంఘ కాపరులను అయిన మాకు ఈ కోర్సు ఎంతో ఉపయోగకరంగా ఉంది అని తెలియజేశారు. ఇక్కడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నా మట్టుకు నాకు బైబిల్ శిక్షణ దూర ప్రాంతాలకు వెళ్లి పొందలేని వారికి అందించడం నాకు సంతోషంగా ఉంది ఈ పని కొరకై నేను చాలా ఇష్టపూర్తిగా పని చేయడం జరుగుతుంది. మణుగూరు మండలం నుండి అశ్వాపురం మండలం నుండి సువార్తికులు మరియు సంఘ కాపర్లు సతీమణులు పాల్గొనే ఈ కార్యక్రమం పది నెలలు విజయవంతంగా కొనసాగాలని ప్రార్థన చేయగలరు.

Pastor **PAGIDIPALLI JAMES**

Center In charge

వచ్చే నెలలో మరోమారు కలిసికొనే వరకు ఒకరినిమిత్తం ఒకరం ప్రార్థించుకొందాం.
దేవుని కృప మీకు తోడైయుండి ఆశీర్వదించును గాక.

**ప్రియనాథ్ రూఫస్,** ఎక్సిక్యూటివ్ డిరెక్టర్

ఫోన్ : 094949 08413, 098489 78222 ఈ మెయిల్ : rufus1410@gmail.com
జి.టి.సి.ఎం.అడ్రస్: సుధా లివింగ్‌స్టన్ ఛారిటబుల్ ట్రస్ట్ బిల్డింగ్, ఎం.బి.టి.యస్. గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్ దగ్గర,
తురకపాలెం రోడ్, నల్లపాడు, గుంటూరు – 522 005
డిరెక్టర్ – ఆపరేషన్స్ : 098660 83001, ఆఫీస్ అసిస్టెంట్: 099087 87745. Website: www.gtcm.org
GTCM Telugus gtcmtelugus in/gtcmtelugus GTelugus GTCM Telugus